క్లుప్తంగా

## ఓటరు స్లిప్పుల పంపిణీ



ఏటూరునాగారం: మండలంలోని 28 పోలింగ్ బూత్‌ల వారిగా ప్రభుత్వం నుంచి బీఎల్‌ఓల ద్వారా ఓటర్లకు గురువారం అందజేశారు. ఓటర్లకు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా ముద్రించిన ఓటర్ స్లిప్పులతో పాటు ఏవీఎంలో ఏ విధంగా ఓటు వేయాలనే బుక్‌లెట్‌లను అందజేశారు. ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో అందుకు అన్ని వివరాలతో కూడిన ఓటర్ స్లిప్స్‌ను అందజేయడం వల్ల ఇతర రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురికాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. దీంతో ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 47వ పోలింగ్ బూత్ లెవల్‌ఆఫీసర్ తరంగిని ప్రచారం చేశారు.

## బహుమతుల ప్రదానం



మహాముత్తారం: జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవంలో భాగంగా తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో మహాముత్తారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రసంశ పత్రాలతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం సోషల్‌స్టడీస్ కోఆర్డినేటర్ చైతన్య, ప్రకాశ్, సదానందం, ఉపాధ్యాయులు బొజ్యానాయక్, రాజేంద్రప్రసాద్, బాలరాజు, సంతోష్, రమేష్, వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'జగదీశ్‌ను విస్మరించిన బీఆర్‌ఎస్'



ఏటూరునాగారం: తెలంగాణ ఉద్యమకారుడు, జిల్లాలో బీఆర్‌ఎస్‌ను భుజస్తంభాల మీద వేసుకొని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన దివంగత జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్‌ను ఆ పార్టీ విస్మరించిందని పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిప్ప అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పద్మశాలి కులస్తులతో నిర్వహించిన సమావేశ ంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీని గ ద్దే దించడమే లక్ష్యంగా పద్మశాలీలందరూ ఐ క్యంగా కంకణబద్ధులై పని చేయాలని పిలుపుని చ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎక్కడ కూడా ఏ రోజు జగదీశ్ ప్రస్తావన తీసుకురాకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కందగట్ల వేణు, కిషోర్, రాధిక, లోటపెట్టల రాజేష్, శ్రీను, సర్వేశ్వర రావు, ఇర్సవడ్ల పూర్ణచందర్, చిదురాల గంగాధర్, రాము, కృష్ణ, సమ్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

చిట్యాల: మండలంలోని వెంకట్రావుపల్లి (సీ) గ్రామానికి చెందిన బండి మొగిలి (58) గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతిడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఐటీ కంపెనీ ఏర్పాటుకు కృషి

● బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి



గోవిందరావుపేట: బతుకమ్మతో బడే నాగజ్యోతి



మల్లంపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగదీశ్ కుటుంబ సభ్యులు, సతీష్‌రెడ్డి

గోవిందరావుపేట: యువతకు ఉపాధి కల్పించేందుకు నియోజకవర్గంలో ఐటీ కంపెనీ ఏర్పాటుకు కృషి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలంలోని ఫ్రూట్‌ఫారం, సోమలగడ్డ, రంగాపూర్, బాలాజీనగర్, చంద్రుతండా, పాపయ్యపల్లి, గాంధీనగర్, కోటగడ్డ, రాఘవపట్నం, ఇప్పలగడ్డ, మొద్దులగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. జిల్లాలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. 20 ఏళ్లుగా ఈ ప్రాంతానికి సీతక్క చేసింది ఏమి లేదని, సోషల్ మీడియాలో గొత్తికోయిల జీవన స్థితిగతులు వివరిస్తూ ప్రచారం చేస్తూ వివిధ సంస్థల నుంచి సీతక్క నిధులు పొందినట్లు ఆరోపించారు. ఈ కార్యాక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు, మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్ పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లా సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బక్కయ్య, సూర్యరావు, వెంకటయ్య, చిన్నమల్లయ్య, పోలయ్య ,సమ్మయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు

ములుగు రూరల్: బడే నాగజ్యోతిని గెలిపించాలని దివంగత జెడ్పీచైర్మన్ జగదీష్ భార్య రమ్య, కుమారుడు సత్య కోరారు. ములుగు మండలంలోని మల్లంపల్లిలో రెడ్కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి బీఆర్‌ఎస్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించగా వారు మద్దతుగా హాజరయ్యారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బరిలో నిలిచిన నాగజ్యోతి గెలుపును ఖాయం చేసేలా ప్రజలు మద్దతు పలకాలని జగదీష్ భార్య రమ్య భావోద్వేగానికి లోనుకాగా, సతీష్‌రెడ్డి, నాయకులు ఓదార్చారు. రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మల్లంపల్లి ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలబడాల్సిన సమయం ఆసన్నం అయ్యిందని అన్నారు.

### అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

ఎస్ఎస్‌తాడ్వాయి: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని మేడారం, రెడ్డిగూడెం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ వాణిశ్రీ, సర్పంచ్ చిడం బాబురావు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రంలోని తాడ్వాయి ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీల్లో ఏటూనాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య ఇంటింటి ప్రచారం చేశారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించండి

● ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క



మంగపేట: ప్రచారం నిర్వహిస్తున్న సీతక్క

మంగపేట: తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటేయ్యాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. మండలంలోని నర్సింహాసాగర్, జబ్బోనిగూడెం, శనిగకుంట, మల్లూరు, చుంచుపల్లి, రమణక్కపేట, రాజుపేట, రామచంద్రునిపేట తదితర గ్రామాల్లో సీతక్క గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్కకు ఆయా గ్రామాల్లో మహిళా ఓటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ రాష్ట్రం నలుమూలల ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మిడతల దండుగా గ్రామాలకు వచ్చి ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారన్నారు. రెండు దఫాలుగా తనకు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం కల్పించారన్నారు. ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ ప్రజలు కుటుంబ సభ్యులుగా భావించి ప్రజా సమస్యలపై పోరాటం చేశానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, వల్లెపల్లి శివప్రసాద్, గుమ్మడి సోమయ్య, చౌళం వెంకటేశ్వర్లు, పల్లికొండ యాదగిరి, చందర్లపాటి శ్రీనివాస్, పోట్రు సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని చల్వాయి, సోమలగడ్డ, పస్రా, కర్లపల్లి, దుంపెల్లిగూడెం, కోటగడ్డ, ముత్తాపూర్, మొద్దులగూడెం, బాలాజీ నగర్, గాంధీనగర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ హాజరై మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటేసి సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి, చాపల ఉమాదేవి, క్లస్టర్ ఇన్‌చార్జ్ తేళ్ల హరిప్రసాద్, ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, కణతల నాగేందర్, పన్నాల ఎల్లారెడ్డి, పులుగుజ్జు వెంకన్న, వెల్పుగొండ ప్రకాశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల అస్థిత్వం కనుమరుగు



మాట్లాడుతున్న వెంకటనారాయణ

మంగపేట: కల్వకుంట్ల పాలనలో తెలంగాణ ప్రజల అస్థిత్వం కనుమరుగవుతున్నదని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. మండలంలోని రాజుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల భూములు, ధనాన్ని ఎన్నికైన నాయకులే కొల్లగొడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అనేక త్యాగాలు పోరాడిన ఉద్యమకారులకు, నిరుద్యోగులకు సబ్బండ జాతి బహుజన వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. మూడవసారి మళ్లీ మోసం చేసి డబ్బు సంచులతో అవినీతి అధికారుల అండదండలతో పొందడానికి వరస నాయకులు డబ్బు సంచులతో వచ్చి నియోజకవర్గంలో తిష్ట వేసి స్వార్థపూరిత నాయకులను కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ సెంటిమెంటుతో కుటుంబ పాలనకు పరిమితమైన కల్వకుంట్ల కుటుంబం ఎట్టి పరిస్థితుల్లో అధికారం పొందకుండా కూకిటి వేళ్లతో పీకి బంగాళాఖాతంలో వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్లు సోమరామమూర్తి, కుమారస్వామి, లాయర్లు తెలంగాణ న్యావాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దెయ్యాల సుధాకర్, గునిగంటి శ్రీనివాస్‌గౌడ్, పిల్లి కార్తిక్, దుగ్గి అచ్చుత్‌కుమార్, నిఖిల్ కుమార్, ప్రభాకర్‌గౌడ్, సురేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



కాటారం: మాట్లాడుతున్న ఎస్సై అభినవ్



గోవిందరావుపేట: ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ఎస్సై షేక్ మస్తాన్

కాటారం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఎస్సై అభినవ్ తెలిపారు. మండలంలోని చింతకానిలో గురువారం కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అల్లర్లకు తావివ్వకుండా శాంతిభద్రతల మధ్య ఎన్నికలు సాగేలా సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పస్రా ఎస్సైన షేక్‌మస్తాన్ తెలిపారు. మండలంలోని గాంధీనగర్, పాపయ్యపల్లి, కర్లపల్లి గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లను పోలీస్ శాఖ చేస్తుందని అన్నారు.


## పొగాకు ఉత్పత్తుల నివారణ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు ఎన్‌సీసీ అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేక ర్యాలీని గురువారం నిర్వహించారు. విద్యార్థులు మొట్లపల్లి గ్రామంలో వీధుల వెంట తిరుగుతూ.. పొగాకు దాని ఉత్పత్తులైన సిగరెట్లు, బీడీ, గుట్కా వంటి వాటిని వాడకూడదని దానివలన శ్వాసకోశ, కేన్సర్ వ్యాధులు వస్తాయని నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దూమపానం ఆరోగ్యానికి హానికరమని పొగాకు దాని ఉత్పత్తుల ద్వారా సంభవించే వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు సంపత్ కుమార్, సదానందం, బి.వీరయ్య, ఉమారాణి, రవీందర్ ఉన్నారు.

# ఇళ్ల పట్టాలు పంపిణీ చేశాం..



భూపాలపల్లి అర్బన్: ఓటు అభ్యర్థిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి



రేగొండ: ప్రచారంలో చిన్నారితో గండ్ర జ్యోతి

● ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి అర్బన్: సింగరేణి కార్మికులు ఏళ్ల తరబడి ఎదురు చుస్తున్న సుభాష్‌కాలనీ, కృష్ణకాలనీ ప్లాట్లకు ఇళ్ల పట్టాలు పంపిణీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసినట్లు ఎమ్మెల్యే, అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. పట్టణంలోని కృష్ణకాలనీ 5, 6వ వార్డులలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించి కాలనీవాసుల ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కృష్ణ కాలనీ, యాదవ్ కాలనీలోని ప్రజలకు 2018 ఎన్నికల ప్రచారంలో ఇళ్ల పట్టాల సమస్యను, నీళ్ల సమస్యను లేకుండా చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. హామీ ప్రకారం కేసీఆర్‌తో ప్రత్యేకంగా జీఓ ఏర్పాటు చేసుకొని ఇళ్ల పట్టాలను అందించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గోదావరి జలాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

### సంక్షేమం చూసి ఓటేయండి

రేగొండ: భూపాలపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కోరారు. గురువారం మండలంలోని భాగీర్థిపేట, దుంపిల్లపల్లి, పెద్దంపల్లి, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్, నారాయణపూరం గ్రామాలలో ఆమె బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్యారంటీ లేని పార్టీలకు ఓటేస్తే అభివృద్ధిలో వెనకబడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయ, వైస్ ఎంపీపీ ఉమారాణి విద్యాసాగర్‌రెడ్డి సర్పంచ్‌లు భాస్కర్, ప్రియాంక, నరేష్, భిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపూర్, కోర్కిశాల గ్రామాల్లో గండ్ర వెంకటరమణారెడ్డి కోడలు గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మళ్లీ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముడుపు రవి, ఆరెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

టేకుమట్ల: మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన రెవెల్లి రాజేందర్, దుగ్యాల సంపత్, తూర్పటి ఐలయ్య, సమ్మయ్య, లింగ స్వామి, హరికృష్ణ, శ్రీకాంత్, రాజేందర్ లతో పాటు పలువురు గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీ సారయ్య, ఎంపెడ్ ఎంపీటీసీ సంగి రవి, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి



టేకుమట్ల: బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



భూపాలపల్లి రూరల్: ఓటు అభ్యర్థిస్తున్న కీర్తిరెడ్డి



రేగొండ: ప్రచారం చేస్తున్న కీర్తిరెడ్డి

● బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్, పుల్లూరు రామయ్యపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలు కీర్తిరెడ్డికి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో కీర్తిరెడ్డి మాట్లాడారు. బీఆర్‌ఎస్ తొమ్మిదిన్నరేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. గెలిసిన వెంటనే భూపాలపల్లికి రైల్వేలైన్ తెప్పిస్తానని హామీఇచ్చారు. ఇంజనీరింగ్, తదితర కళాశాలల ఏర్పాటుతో పాటు, జిల్లాలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. స్థానికులకే జెన్‌కోలో, సింగరేణిలో ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీలో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కీర్తిరెడ్డికి మద్దతుగా ఆయా గ్రామాలతో పాటు మున్సిపాలిటీలో వార్డుల ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రేగొండ: ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తా అని బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లిగోరి, కొనరావుపేట గ్రామాలలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య, సర్పంచ్ లింగంపల్లి ప్రసాద్ రావు, పోలుసాని తిరుపతి రావు నాయకులు పెండల రాజు, అనిల్, రాంబాబు, తిరుపతి, చంద్రమౌళి, వేణు, నరేష్, విమలపాల్గొన్నారు.

శాయంపేట : బీఆర్‌ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని బీజేపీ మైలారం బూత్ అధ్యక్షుడు భూతం తిరుపతి అన్నారు. కీర్తిరెడ్డిని గెలిపించాలని మైలారంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. నాయకులు కన్నబోయిన రమేష్, జక్కుల ఓదెలు, కుక్కల రవీందర్, సిరిపురం కొమురెల్లి, మస్కే రవి పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్, సిబ్బంది

మల్హర్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సర్పంచ్ సుంకరి సత్తయ్య, కార్యదర్శి శేఖర్ అన్నారు. మండలంలో తాడిచర్లలో గురువారం ఓట హక్కు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ అజ్మత్, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి

భూపాలపల్లి రూరల్: ఈత చెట్టుపైనుంచి పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామానికి చెందిన ముత్యాల చిన్న రాజయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ కోరారు. గురువారం బాధిత కుటుంబాన్ని సంఘం నాయకులు గురువారం పరామర్శించారు. కొత్తపెల్లి గౌ డ సొసైటీ అధ్యక్షుడు అరెల్లి రఘుపతి గౌడ్, స ంఘం నాయకులు ఏరుకొండ సంపత్ కుమార్, గడ్డం రామచందర్, సదానందం, మామిండ్ల శ్రీనివాస్, దూద్‌పల్లి సర్పంచ్ పులి వెంకటేష్, సురేష్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

మహదేవపూర్: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జునియర్ కళాశాలలో విద్యార్థులతో బ్యాంకు అందిస్తున్న సేవలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు పంట రుణాలు, గోల్డ్ లోన్లు, గ్రూపు లోన్లు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. గదురహిత లావాదేవీలు, సైబర్ మోసాలపై హైదారాబాద్ కళాజాతా బృందంతో పాటలు మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు అర్థమయ్యేలా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



ఏటూరునాగారం: శిక్షణ ఇస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఏటూరునాగారం: ఉపాధ్యాయులు వారి సబ్జెక్టులకు అనుగుణంగా మెటీరీయల్స్ తయారు చేసుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధిచాలని జిల్లా అకాడమిక్ అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో స్కూల్ కాంప్లెక్స్ నోడల్ అధికారి కొయ్యడ మల్లయ్య ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. నూతన బోధన పద్దతులపై, నమూనాల పాఠ్యాంశాల బోధనపై వివరించామన్నారు. విద్యార్థులకు అర్థం అయ్యేవిధంగా బోధనపై టీచర్లు శ్రద్ధ చూపాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో అమలు పర్చాలన్నారు.

వెంకటపురం(కె): విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అకాడమిక్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని చిరుతపల్లి, లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహిస్తున్న పాఠశాల సముదాయ సమవేశానికి హాజరై మాట్లాడారు. పాథమిక పాఠశాల విద్యార్థులకు గణితం, భాష, కనీస సామర్థ్యాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్‌లు సూర్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.